క్లుప్తంగా

నేడు నల్లగుంట్లలో ఎమ్మెల్యే అన్నా పర్యటన

కొమరోలు: స్థానిక ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు సోమ, మంగళవారాల్లో నల్లగుంట్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకటనాయుడు తెలిపారు. నల్లగుంట్ల గ్రామసచివాలయ పరిధిలోని గ్రామాల్లో రెండు రోజులపాటు పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలు తెలుసుకుని మూడున్నర సంవత్సరాలపాటు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం చేపట్టిన పాలనపై గ్రామస్తులతో వివరిస్తారన్నారు. కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు జనప నార శిక్షణ కేంద్రం ప్రారంభం

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట గ్రామం అటవీశాఖ చెక్ పోస్టు సమీపంలో జనప నార శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృదినోత్సవం

బేస్తవారిపేట: మాతృదినోత్సవం సందర్భంగా ఆర్ కొత్తపల్లె గ్రామానికి చెందిన మదర్ ఇండియా ఫౌండేషన్ అధినేత నక్కా వెంకట్రావ్ ఆధ్వర్యంలో ధన్వంతరి సహత సుదర్శనచక్ర యాగం నిర్వహించారు. కోలాటం, భరతనాట్యం , అమ్మవారి వేషధారణ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సాయంత్రం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బిలీవర్స్ ఈస్టర్న్ చర్చిలో..

స్థానిక బిలీవర్స్ ఈస్టర్న్ చర్చిలో అంతర్జాతీయ మాతృదినోత్సవం కార్యక్రమాన్ని చర్చి ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తల్లుల చేత కేక్‌కట్ చేసి, పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు ఆగస్టీన్, చిట్టిబాబు, చర్చి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

20 నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు పంచాయతీ వెలుగొండ్రాయునిపల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి గ్రామ యువత ఆధ్వర్యంలో మార్కాపురం, కనిగిరి నియోజకవర్గాల స్థాయి సమ్మర్ క్యాంప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనే జట్లు 19వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు మొదటి, రెండు, మూడు బహుమతులు వరుసగా రూ.20116, రూ.15116, రూ.10116 దాతల సహకారంతో అందజేస్తామని తెలిపారు. అలాగే విన్నింగ్ కప్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ అందజేస్తామని స్పష్టం చేశారు. వివరాలకు 88860 94493, 93900 33292ను సంప్రదించాలని సూచించారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని పుట్ట, నాగశిలలకు మహిళలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

గుంటి గంగా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పది చీరల బహూకరించారు. ఆలయానికి రూ. 10,495 ఆదాయం వచ్చినట్లు ఆర్‌పి శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు సౌకర్యాలను ఈఓ భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు.

వన్యప్రాణులను సంరక్షించుకోవాలి



కంభం చెరువుకట్టపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కంభం: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తురిమెళ్ల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.రంగారెడ్డి అన్నారు. ఆదివారం కంభం చెరువుకట్టపై ఫారెస్ట్ అధికారులు పర్యావరణ రహిత జీవనశైలిపై అవగాహన కల్పించారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, పర్యావరణ జీవనశైలి పై ప్రతిజ్ఞ చేయించారు. అడవులను సంరక్షించుకోవాలన్నారు. వన్యప్రాణులను వేటాడి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు కళ్యాణి, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

జయ జయ హనుమాన్



తూర్పుగంగవరంలో స్వామివారికి చందనాలంకారం



భోదనంపాడులో..



దర్శిలో..



కొమరోలులో..



గొట్లగట్టులో..



ఉమ్మడివరంలో..



కొనకనమిట్ల : ఉత్సవంలో భక్తులు

హనుమాన్ జయంత్యుత్సవాలు మార్కాపురం, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో వేడుకగా సాగుతున్నాయి. ఆదివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పలుచోట్ల హనుమాన్ శోభాయాత్రలు వైభవంగా సాగాయి. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం చేయడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

- అంజన సుతునికి భక్తి శ్రద్ధలతో పూజలు
- వైభవంగా సాగిన హనుమాన్ శోభాయాత్రలు

మార్కాపురం: పట్టణంలోని కంభం రోడ్డులో ఉన్న నాగులపుట్ట వీరాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్ తదితరులు పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చింతగుంట్లలోని వీరాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, అలాగే వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభయాత్ర

హిందూ ధార్మిక సంస్థలు, శోభాయాత్ర కమిటీ ఆధ్వర్యంలో మార్కాపురంలో హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. స్థానిక తర్లుపాడు రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడి నుంచి కోర్టు సెంటర్, పాత బస్టాండ్ మీదుగా శోభాయాత్ర సాగింది. ర్యాలీలో ఎమ్మెల్యే కేపీ సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కృష్ణ, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ ఏనుగుల రామచంద్రరెడ్డి, సాయిబాబా, దేవస్థాన కమిటీ అధ్యక్షులు హరిహర రావు, భజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాఘవేంద్ర, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జీ పీవీ కృష్ణరావు, జనసేవ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, రెడ్డి సంక్షేమ సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, ఇండ్ల ఫౌండేషన్ చైర్మన్ ఇండ్ల రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రామదండు అధ్యక్షుడు పీఎల్‌పీ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కంభం రోడ్డులోని బ్రహ్మంగారి గుడి వద్ద నుంచి జరిగిన శోభయాత్రలో శ్రీశైల దేవస్థానం పాలక మండలి సభ్యురాలు, కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ, మార్కండేశ్వర స్వామి దేవస్థాన(శివాలయం) చైర్మన్ వి.కేశవరావు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రంగస్వామి గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. సీఐ భీమానాయక్ ఆధ్వర్యంలో పట్టణ, రూరల్ ఎస్సైలు శశికుమార్, సుమన్ పలువురు ఏఎస్సైలు బందోబస్తు నిర్వహించారు

తర్లుపాడు: కేతగుడిపిలో ఆంజనేయ ఆలయంలో ఎంపీపీ భూలక్ష్మి భర్త రామసుబ్బారెడ్డి పాల్గొని సర్పంచ్ పెద్ద మస్తాన్ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. రాగసముద్రంలో సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తర్లుపాడులో శ్రీ రుక్మిణిసత్యభామవేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ పూజల్లో చైర్మన్ జవ్వాజీ విజయభాస్కర్, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: గొట్లగట్టు అభయాంజనేయస్వామి ఆలయంలో సువర్చలా సమేత అభయాంజనేయస్వామికి ఆకుపూజ, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. కొనకనమిట్ల రామదూత క్షేత్రం, రేగడపల్లి పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు.

త్రిపురాంతకం: స్థానిక వీరాంజనేయస్వామి ఆలయంలో అభిషేకం, ఆకుపూజ నిర్వహించారు. ఆలయం వద్ద నుంచి ప్రారంభమైన శోభాయాత్ర వైభవంగా సాగింది. వాసవీ మాత ఆలయం వద్ద అన్నదానం చేశారు.

పెద్దారవీడు: స్థానిక వీరాంజనేయ ఆలయంలో స్వామి వారిని పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామానికి చెందిన బత్తుల మల్లికార్జున రూ.10 వేలు విలువైన ఆభరణం కానుకగా సమర్పించారు.



రావిపాడులో పూజలు చేస్తున్న అన్నా కృష్ణచైతన్య



అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ



పూజలు చేస్తున్న వెన్నా హనుమారెడ్డి, ఇందిర

భక్తులకు అన్నదానం చేశారు.

పుల్లలచెరువు: పుల్లలచెరువు తండా, ఉమ్మడివరం హనుమాన్ ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

కంభం: హనుమాన్ జయంతిని ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు తనయుడు అన్నా క్రిష్ణచైతన్య మండలంలోని రావిపాడు గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గిద్దలూరు రూరల్: హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, అభయాంజనేయస్వామి ఆలయం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదివారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ముందుగా ఒంగోలు రోడ్డులోని హెచ్.పి పెట్రోల్ బంక్ నుంచి రాచర్ల గేటు, వెంకటేశ్వర కాలనీ, గణేష్ నగర్, పొట్టిశ్రీరాములు వీధి, వంటి వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. అభయాంజనేయస్వామి ఆలయంలో, రాచర్ల గేటు సెంటర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి, నరవ రోడ్డులోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద, పొదలకుంటపల్లె గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలతో పాటుగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు యర్రారెడ్డి, పెండ్యాల కిరణ్, దొనపాటి రమణ, వై.బాలు, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల: హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని అనుమలవీడు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పిడతల రామ్‌భూపాల్ రెడ్డి, కుమారుడు వైఎస్సార్ సీపీ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాలకవీడు ఎంపీటీసీ శనిగ అరుణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాపగట్ల రఘురామిరెడ్డి, పిడతల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కొమరోలు: మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొమరోలులోని 4 రోడ్ల కూడలి వద్ద వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేశారు.

తాళ్లూరు: మండలంలో పలు దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రజానగరం, విఠలాపురం, తూర్పుగంగవరం, దోసకాయలపాడు, బొద్దికూరపాడులో వేంచేసి ఉన్న స్వామి వారి విగ్రహాల వద్ద, దేవాలయాల్లో అభిషేకాలు, ఉభయ దాతల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.

దర్శి: మండలంలో హనుమజ్జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సువర్చలా సమేత ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

కురిచేడు: హనుమజ్జయంతి సందర్భంగా మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం హనుమజ్జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, ఆకుపూజ , సహస్ర శతనామావళి చేశారు. హనుమాన్ చాలీసా పఠనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఆదివారం రాత్రికి బోధనంపాడులో కోలాట ప్రదర్శన నిర్వహించారు.



పెద్దారవీడులో పూజలు..



శోభాయాత్రలో పీఎల్‌పీ యాదవ్, డాక్టర్ కనకదుర్గ తదితరులు

ఇంటర్నెట్‌తో సమాచార విప్లవం

మార్కాపురం టౌన్: ఇంటర్నెట్‌తోనే సమాచార విప్లవం జరుగుతోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని నాయుడు బజార్‌లో మాజీ కౌన్సిలర్ సీహెచ్ లీలావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జియో ఫైబర్ సేవలను ఆయన మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి షంషేర్ అలీబేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

ఘనంగా శివ పార్వతుల విగ్రహ ప్రతిష్ఠ



తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్న వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి



హనుమాన్ జయంతిలో పాల్గొన్న వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోటలో నూతనంగా నిర్మించిన శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని రెండు రోజుల నుంచి గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద పండితులు వేద మంత్రాలతో పూజా కార్యక్రమం నిర్వహించి శివపార్వతుల విగ్రహాలకు పూజలు చేసి ప్రతిష్ఠించారు. చుట్టు పక్కల గ్రామాలైన బసిరెడ్డిపల్లి, నారపురెడ్డిపల్లి, సిద్ధాయపాలెం, పుల్లాయపల్లి, కట్టకిందపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

ధ్వజ స్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న బూచేపల్లి

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొని పూజలు చేశారు. వేద పండితులు వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. ముందుగా గ్రామస్తులు వారికి పూలమాలలతో స్వాగతం పలికారు. బసిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ జయంతిలో పాల్గొన్నారు. వారి వెంట మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, గొంగటి పోలిరెడ్డి, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తితో వేమయ్య స్వామి ఆరాధన



స్వామిని దర్శించుకుంటున్న మహిళలు

రాచర్ల: మండలంలోని చోళ్లవీడు గ్రామంలోని వేమయ్యస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులైన డి.శ్రీనివాసులు, డి.బ్రహ్మం ఉదయం నాలుగు గంటలకు గణపతి పూజ, అభిషేకం, అఖండస్థాపన, అంకురారోపణం, మండల ఆవాహన కార్యక్రమాలను నిర్వహించి, స్వామి ప్రత్యేక అలంకరణలతో పాటు పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆరు పండ్ల సైజుల ఎడ్ల పందేలను ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు వేమయ్య స్వామి కోలాట బృందాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చోళ్లవీడు సర్పంచ్ గోతం వెంకట నారాయణ, మాజీ సర్పంచ్ ముత్యాల మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అభినందనీయం

తాళ్లూరు: ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించటం అభినందనీయమని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. తూర్పుగంగవరంలో ఆదివారం భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రమం , ఏఈ వీరబ్రహ్మం ఆధ్వర్యంలో యోగాశ్రమం ప్రారంభించారు. స్వామి డాక్టర్, విద్యుత్ ఏఈ వీరబ్రహ్మం పాల్గొన్నారు.

పేదలకు అండగా బూచేపల్లి కుటుంబం



చర్చిలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

కురిచేడు: పేదలకు అండగా బూచేపల్లి కుటుంబం ఉంటుందని దివంగత దర్శి శాసన సభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి ఉన్నప్పుడే హామీ ఇచ్చారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఆవులమందలోని చర్చి ప్రారంభోత్సవానికి ఆమె దర్శి మాజీ శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి ఆదివారం హాజరయ్యారు. వారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు వెంకాయమ్మను ఆప్యాయంగా పలకరించారు. ఆమె చేతి స్పర్శ కోసం బారులుతీరి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ దేవుని కీర్తనలు ఆలపించారు. అనంతరం మాట్లాడుతూ బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు పేదల కోసం ఏర్పాటు చేశామని, పేదలు అడిగిందే తడవుగా తమ కుటుంబం సహకారం అందిస్తుందన్నారు. నియోజకవర్గంలో తమ కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని దర్శి మాజీ శాసన సభ్యులు డా. బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. పేదలకు సేవ చేస్తే ఆ భగవంతునికి సేవ చేసినట్లు తమ కుటుంబం భావించి దివంగత మాజీ శాసనసభ్యులు బూచేపల్లి సుబ్బారెడ్డి సేవలు చేసేవారన్నారు. జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, నాయకులు నారు శ్రీనివాసరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, ఎస్వీ నాగిరెడ్డి, పాతకోట వెంకటరెడ్డి, నుసుం ప్రతాపరెడ్డి, గొట్టిపాటి బాలకోటయ్య, పల్లె సుందరరావు, పల్లె డేవిడ్, పల్లె వెంకటయ్య, పల్లె ఏలియా, నాగిపోగు ఆశీర్వాదం, సాతులూరి ఆనందరావు, నాగిపోగుదా వీదు, గండి కోటేశు, పల్లె దానియేలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు పలువురు ఎంపిక

మార్కాపురం: మార్కాపురం పట్టణానికి చెందిన పలువురు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శనివారం రాత్రి సీజీఎల్(కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్) ఫలితాల్లో మార్కాపురం పట్టణానికి చెందిన కె.నవతేజ కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా, అవినాష్‌రెడ్డి పోస్టల్ అసిస్టెంట్‌గా, బి ప్రవీణ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయంలో అకౌంటెంట్‌గా, స్వాతి పోస్టల్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు సాధించారు. వీరిని స్థానిక కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కె.కాశిరెడ్డి, జిలానీ తదితరులు అభినందించారు.

అ'పూర్వ' కలయిక



గెట్ టు గెదర్‌కు హాజరైన పూర్వ విద్యార్థులు

తర్లుపాడు: మూడు దశాబ్దాల క్రితం పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ అపూర్వ ఘట్టానికి తర్లుపాడులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వేదికైంది. ఈ పాఠశాలలో 1992–93లో పదో తరగతి చదువుకున్న సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ఉన్నత చదువుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లారు. కొందరు ఉద్యోగాల్లో.. ఇంకొందరు వ్యాపారంలో స్థిరపడ్డారు. గెట్ టు గెదర్ సందర్భంగా ఆదివారం తాము చదువుకున్న పాఠశాలకు చేరుకుని సంతోషంగా గడిపారు. కుటుంబాల యోగక్షేమాలు, అలనాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో కలియదిరిగి సంబరపడ్డారు. తమ ఉన్నతికి కారణమైన నాటి ఉపాధ్యాయులు గోపాలకృష్ణమూర్తి, వడ్లమాని వీరయ్య, ఎస్.కృష్ణారెడ్డి, అని విలాసిని, ఏవీ కృష్ణారెడ్డి తదితరులను ఘనంగా సన్మానించారు. మరోసారి సమావేశం కావాలని పూర్వవిద్యార్థులంతా నిర్ణయించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ వెన్నా ఇందిర, ఎంపీపీ భూలక్ష్మి, సర్పంచ్ పి.వరాలు తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



పోటీలో పాల్గొన్న చిన్నారులతో గ్రంథాలయ సిబ్బంది

మార్కాపురం: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో కథలు చెప్పించడం, చదివించడం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించినట్లు గ్రంథపాలకులు జీవీ శివారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులు గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించామని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు భరత్, రక్షిత, ధృతి, కన్సోలేషన్ బహుమతులను కార్తీక, అద్వైత్, రాఘవేంద్రకు అందించినట్లు వివరించారు.

జనసేనలో వర్గపోరు బహిర్గతం

తాళ్లూరు: మండలంలోని దోసకాయలపాడు పంచాయతీ పరిధిలోని తోట వెంగన్నపాలెంలో ప్రమాదంలో మృతి చెందిన జనసేన కార్యకర్త చెల్లుమోహనరావు కుటుంబానికి ఆదివారం జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదేండ్ల మనోహర్ రూ. 5లక్షల చెక్కును అందజేశారు. మృతుడు మోహనరావు భార్య ధనలక్ష్మి, పిల్లలను పరామర్శించారు. అయితే నాదెండ్ల ఎదుటే దర్శి నియోజక వర్గ ఇన్‌చార్జి బోటుకు రమేష్, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి వరికూటి నాగరాజు వర్గీయులు ఎవరికి వారు తమ నాయకుని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడంతో వర్గపోరు బహిర్గతమైంది.